నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- ఉర్రూతలూగించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం
- నాటి కష్టాలు, నేటి విజయాలను కండ్లముందుంచిన సీఎం
- స్వరాష్ట్రంలో సింగరేణిని కాపాడుకున్నామంటూ స్పష్టీకరణ
- ప్రసంగిస్తున్నంత సేపూ సభికుల హర్షధ్వానాలు
- ఆద్యంతం సింగరేణి కార్మికుల కేరింతలు
- గోదావరిఖని అంటేనే ఊపుంటుందంటూ సీఎం ఛలోక్తి

## రామగుండం.. ఫుల్ జోష్



సభలో గులాబీ జెండాలు ఊపుతూ జై కొడుతున్న సింగరేణి కార్మికులు

..మధ్యపేజీలో




సభా వేదికపై నుంచి నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

గోదావరిఖని: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సింగరేణి కార్మికులు, ప్రజలు, నమస్కరిస్తున్న రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

# సింగరేణి.. అన్నం పెట్టిన తల్లి

..వివరాలు 2లో

**తెలంగాణ మన కొంగు బంగారం • సింగరేణిని ముంచింది.. తెలంగాణను వంచించింది కాంగ్రెస్సే**

**నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాట పట్టించినం • డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకున్నం**

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు 32 శాతం లాభాల వాటా ఇస్తున్నం**

**రాష్ట్రంలోని ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికే అప్పగిస్తం • కార్మికులకు పెర్క్స్‌పన్ను మినహాయింపు చేస్త**

**చందర్‌ను గెలిపిస్తే గొప్ప పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేస్త • రామగుండం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**

సింగరేణి అంటే తెలంగాణకు అన్నం పెట్టిన తల్లి అని, మన కొంగుబంగారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివర్ణించారు. సంస్థను కాపాడుకోవడంతోపాటు మరింత విస్తరించుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. కార్మికుల శ్రేయస్సు, సింగరేణి బతుకుదెరువును మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన రామగుండం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన కష్టాలు, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం, సింగరేణిని కాంగ్రెస్ ముంచిన తీరు.. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలు, సింగరేణి సంస్థను ఆదుకున్న తీరును వివరించారు. ఉద్యమ సమయంలోనే ఈ ప్రాంత సమస్యలన్నింటినీ గుర్తించామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని చెప్పారు. ₹600 కోట్ల మారటోరియంలో ఉండి మునగడానికి సిద్ధంగా ఉన్న సింగరేణిని కాపాడుకున్నామని, ₹2,200 కోట్ల లాభాల్లోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. ఇతర మైనింగ్స్ అన్నీ సింగరేణికి అప్పగిస్తామని, కార్మికులు ఇచ్చే పెర్క్స్‌టాక్స్ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

- కరీంనగర్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### చందర్‌ను గెలిపించండి.. పారిశ్రామికంగా అభివృద్ధి చేస్త

కోరుకంటి చందర్ సింగరేణి కార్మికుడి కొడుకు. ఉద్యమకారుడు. రాష్ట్రం కోసం 74 రోజులు జైల్ల ఉన్నడు. అలాంటి ఉద్యమ ప్రస్థానం ఉన్న నాయకుడు మీ ఎమ్మెల్యే. ఆయనకు ఈ ప్రాంత ప్రజలు, కార్మికుల కష్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్నది. ఏది మంచి.. ఏది చెడు అని బాగా ఆలోచించి నిర్ణయం తీసుకునే శక్తి ఉన్నది. చందర్ ఉంటే మీకు లాభమైతది. కార్మిక బిడ్డ చందర్‌కు సపోర్ట్ చేయండి. మీకు అన్ని విధాలా అండగా ఉంట. మరోసారి గెలిపించండి. నీళ్లు..బొగ్గు.. రవాణా, రైలు రూట్‌లు ఉన్న ఈ ప్రాంతానికి అనువైన పరిశ్రమలను తీసుకొస్త. రామగుండంను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్త.

- ముఖ్యమంత్రి కేసీఆర్

### అండగా ఉందాం.. కేసీఆర్ రుణం తీర్చుకుందాం

తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్. నష్టాల్లో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టించిండు. కార్మికులకు అన్ని విధాలా అండగా ఉన్నడు. జాతీయ పార్టీల కార్మిక సంఘాలు కార్మికుల వారసత్వ ఉద్యోగాలను పోగొడితే.. తిరిగి కేసీఆర్ సాధించిండు. 22 వేల మందికి ఉద్యోగాలిచ్చిండు. ఇక్కడి ప్రజల కోసం మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిండు. ఆరు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతుల ఖురూజ్ కమ్మీ భూములకు పట్టాలు ఇప్పించిండు. అలాగే, ఐటీ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేసిండు. ఇన్ని చేసిన కేసీఆర్‌కు మనమందరం అండగా నిలబడుదాం. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకుందాం.

- కోరుకంటి చందర్, రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి

### పెద్దపల్లిని అద్దంలా తీర్చిదిద్దుతా

- కాంగ్రెస్ హయాంలో అస్తవ్యస్తం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 12లో

### బీసీ బిడ్డను అసెంబ్లీకి పంపండి

- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

.. 12లో